**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ.**

**ఆర్.సి.నెం: సి1/240/2020, తేది:29-02-2020**

**సీల్డు టెండరు/ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు బహిరంగ వేలం టెండరు ప్రకటన (రెండవ పర్యాయము)**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము, విజయవాడ నందు సీల్డు/ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు మరియు బహిరంగ వేలము ద్వారా ది:01-04-2020 నుండి ది:31-03-2021 వరకు అనగా ఒక సంవత్సరం కాలపరిమితికి గాను ఈ దిగువ తెలిపిన లైసెన్సు హక్కులు పొందుటకు షెడ్యూలు ప్రకారం కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, జమ్మిదొడ్డి కార్యాలయము, బ్రాహ్మణ వీధి, విజయవాడ – 1 నందు లీజు హక్కుల కొరకు 3 ప్రక్రియలలో నిర్వహించబడును.

| వ. సం. | లైసెన్సు వివరములు | సెక్యూరిటీ డిపాజిట్ రూ.లలో | టెండరు షెడ్యూల్స్ జారి తేది/సమయం | టెండరు షెడ్యూల్స్ సమర్పించు తేది/సమయం | టెండరు బాక్సు తెరచు తేది/సమయం | టెండరు షెడ్యూలు ఖరీదు | బహిరంగ వేలం జరుగు తేది/సమయం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీ అమ్మవారి దర్శనమునకు వచ్చు యాత్రికుల వస్తు సామాగ్రి శాల్తీ 1కి రూ.5/- చొప్పున computer token తో భద్రపరచు క్లోక్‌రూమ్ (కొండ దిగువ-కొండపైన) నిర్వహణ లైసెన్స్ హక్కునకు | 5,00,000/- డి.డి. ద్వారా మాత్రమే | ది:10 -03-2020 ఉ॥ గం.10.00ల నుండి ది:14-03-2020 సా॥ గం.5.00ల వరకు | ది:16-03-2020 ఉ॥ గం.10.00ల నుండి మ॥ గం12.00ల వరకు | ది:16-03-2020 మ॥ గం. 2.00 లకు అనగా బహిరంగ వేలం అనంతరం టెండరు బాక్సు తెరువబడును. | రూ.1,000/- మరియు రూ.140/- C.T.O. వారి పేరున చలానా | ది:16 -3-2020 మ॥ గం.12.30లకు అప్‌సెట్ ప్రైస్ 1 సం.మునకు రూ.46,00,000/- |
| 2. | శ్రీ అమ్మవారి ఆలయం మరియు ఉపాలయముల యందు భక్తులు వదిలిన కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకొను నిర్వహణ లైసెన్సు హక్కునకు | 5,00,000/- డి.డి. ద్వారా మాత్రమే | ది:10-03-2020 ఉ॥ గం.10.00ల నుండి ది:14-03-2020 సా॥ గం.5.00ల వరకు | ది:17 -3-2020 ఉ॥ గం.10.00ల నుండి మ॥ గం12.00 వరకు | ది:17-03-2020 మ॥ గం. 2.00 లకు అనగా బహిరంగ వేలం అనంతరం టెండరు బాక్సు తెరువబడును. | రూ.1,000/- మరియు రూ.140/- C.T.O. వారి పేరున చలానా | ది:17-03-2020 మ॥ గం.12.30లకు అప్‌సెట్ ప్రైస్ 1 సం.మునకు రూ.90,00,000/- |

**ఇ- ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు దాఖలు చేయువారు https:/tender.apeprocurement.gov.in web site నందు చూడగలరు.**

(1) <u>క్లోకురూమ్</u> లైసెన్సు హక్కు కొరకు ది:2-03-2020 ఉదయం 11.00గం.ల నుండి ది:16-03-2020 ఉ॥ 11.00గం.ల వరకు వరకు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ చేసుకొని, ఇ-టెండరు దాఖలు చేసుకొనుటకు ఆఖరు తేది:16-03-2020 మ॥గం.12-00 వరకు మాత్రమే.

(2) <u>కొబ్బరిచెక్కలు</u> ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కు కొరకు ది:2-03-2020 ఉదయం 11.00గం.ల నుండి ది:17-03-2020 ఉదయం 11.00గం.ల వరకు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ చేసుకొని, ఇ-టెండరు దాఖలు చేసుకొనుటకు ఆఖరు తేది:17-03-2020 మధ్యాహ్నం గం.12-00 వరకు మాత్రమే.

**సీల్డు టెండరు/బహిరంగ వేలం/ఇ.ప్రొక్యూర్‌మెంట్‌ల యందు పాల్గొనువారు ఈ క్రింది డాక్యుమెంట్లు సమర్పించవలెను.**

<u>(1)PAN card (2) Aadhaar card (3) I.T. Returns for 2 years (2017-18, 2018-19- financial years) (4)GST Registratio (5) Hindu declaration (6)Deposit - Rs.5,00,000/- D.D., in favour Executive Officer, Sri Durga Malleswara Swamyvarla Devasthanam, Vijayawada.</u> వీటితో పాటు సీల్డు టెండరు నందు పాల్గొను వారు టెండరు షెడ్యూలు కొరకు ధరఖాస్తుతో పాటు C.T.O. చలానాతోపాటు పైన తెలిపిన విధంగా జతపరచి టెండరు షెడ్యూలు పొందవచ్చును.

<u>**గమనిక:**</u>

పైన 3 ప్రక్రియలు అనగా G.O.Ms.No:426 Revenue ( Endts-1) Dept., dt.9-11-2015 అనుసరించి మొదటిగా బహిరంగ వేలం నిర్వహించి అందు వచ్చిన హెచ్చు టెండరు రేటును, రెండవ ప్రక్రియగా సీల్డు టెండరు బాక్సు తెరచి అందు వచ్చిన హెచ్చు రేటును, మూడవ ప్రక్రియగా ఇ-ప్రొక్యూర్‌మెంట్ యందు ప్రైస్ బిడ్‌ను తెరచి అందు వచ్చిన హెచ్చు టెండరు రేటును తీసుకొని, 3 ప్రక్రియల ద్వారా వచ్చిన హెచ్చు టెండరు రేట్లను పరిగణనలోనికి తీసుకొని, హెచ్చు టెండరు రేటుని హెచ్చు టెండరుదారునిగా నిర్ణయించ బడును. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనగలరు. **ఫోన్ నెంబర్లు: 9618001374.**

సం/-యం.వి.సురేష్ బాబు,

కార్యనిర్వహణాధికారి

//అనుమతిన//

సహాయ కార్యనిర్వహణాధికారి 29/2/2020

29/2/2020

Scanned with CamScanner

**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ.**

**ఆర్.సి.నెం: C1/80/2020, dated 29-02-2020**

**బహిరంగ వేలము/సీల్డు టెండరు/ఇ-ప్రొక్యూర్‌మెంట్ షరతులు**

**రెండవ పర్యాయము**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము, విజయవాడ నందుశ్రీ అమ్మవారి ఆలయం మరియు ఉపాలయముల యందు భక్తులు వదిలి వెళ్ళిన కొబ్బరి చెక్కలను **ది:01-04-2020 నుండి ది:31-03-2021** వరకు అనగా 1 సంవత్సర కాలపరిమితికి దేవస్థానము వారు నిర్దేశించిన ప్రదేశములలో కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కునకు **ది:17-03-2020న** మధ్యాహ్నం గం.12-30ని.లకు కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, జమ్మిదొడ్డి, సమావేశ మందిరం, బ్రాహ్మణవీధి, విజయవాడ నందు జరుగు బహిరంగ వేలము/సీల్డు టెండరు/ఇ-ప్రొక్యూర్‌మెంట్ పాటకు షరతులు.

1. బహిరంగ వేలము/సీల్డు టెండరు/ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రక్రియలను శ్రీయుత కమీషనరు, దేవాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్, గొల్లపూడి, విజయవాడ వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి నిర్వహించబడును.

2. కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కు 1 సంవత్సర కాలమునకు అనగా **ది:1-04-2020 నుండి ది:31-03-2021** వరకు మాత్రమే యిచ్చు నిర్ణయము.

3. కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కునకు ఒక సంవత్సర కాలమునకు దేవస్థానము వారు నిర్ణయించిన అప్‌సెట్ ధర రూ.90,00,000/-లుగా నిర్ణయించటమైనది. ✓

4. బహిరంగ వేలం/సీల్డు టెండరు/ఇ.ప్రొక్యూర్‌మెంట్ దేవాదాయ చట్టము 30/87 నిబంధనలను మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఎం.ఎస్.నెం.866 రెవిన్యూ(ఎండోమెంట్సు-1)డిపార్టుమెంటు ది:8-08-2003 మరియు అనుబంధ రూల్సు జి.ఓ.ఎం.ఎస్.నెం.426 రెవిన్యూ (ఎండోమెంట్సు-1) డిపార్టుమెంటు ది:9-11-2015 అనుసరించి రూపొందించబడిన ప్రకారం జరుగుచున్నది.వాటిని అంగీకరించిన వారే బహిరంగ వేలం/సీల్డు టెండరు/ఇ.ప్రొక్యూర్‌మెంట్-3 ప్రక్రియలలో పాల్గొనుటకు అర్హులు.

5. బహిరంగ వేలము నందు పాల్గొనువారు, వేలము సమయమునకు ముందుగా **రూ.5,00,000/-** ప్రథమ ధరావత్తును డి.డి.రూపములో చెల్లించి, 2017-2018, 2018-2019- 2ఆర్థిక సంవత్సరముల I.T. Returns, Pan card, Aadhar card, G.S.T.Registration మరియు హిందూ డిక్లరేషన్ Notary తో దాఖలు చేసిన వారు మాత్రమే వేలము నందు పాల్గొనవలెను.

Scanned with CamScanner

6. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు దాఖలు చేసిన టెండరుదారులు సంబంధిత పత్రములు మరియు ప్రథమ ధరావత్తు ఒరిజినల్ డి.డి.ని. ది:17-03-2020న మధ్యాహ్నం గం.1-00 లోపు దేవస్థానము కార్యాలయము నందు లీజెస్ విభాగము వారికి అందజేయవలెను.

7. సీల్డ్ టెండరు ద్వారా టెండరు దాఖలు చేయువారు టెండరు షెడ్యూల్‌తో పాటు లైసెన్సు షరతులు మీద సంతకము చేసి సంబంధిత పత్రములు మరియు ప్రథమ ధరావత్తు డి.డి.ని జతపరచి **ది:17-03-2020న** ఉదయం గం.10-00 నుండి మ.గం.12-00 లోపు దేవస్థానము లీజెస్ విభాగము వద్ద ఉంచిన టెండరు బాక్సు నందు టెండరు దాఖలు చేయవలెను.

8. బహిరంగ వేలము పాట పూర్తి అయిన పిదప హెచ్చుపాటదారు/హెచ్చు టెండరుదారుని మరియు 2వ హెచ్చుపాటదారు/హెచ్చు టెండరుదారుని డిపాజిట్టు మినహా తక్కిన పాటదారుల ప్రథమ ధరావత్తులు తిరిగి వాపసు చేయబడును. ప్రథమ హెచ్చుపాటదారుడు 72 గం.లలో హెచ్చు పాట సొమ్మును పూర్తిగా చెల్లించవలెను. పూర్తి సొమ్ము చెల్లించిన పిదప 2వ హెచ్చు పాటదారుని డిపాజిట్టు వాపసు ఇవ్వబడును.

9. **జి.ఓ.ఎం.ఎస్.నెం.866 రెవిన్యూ (ఎండోమెంట్సు-1) డిపార్టుమెంటు తేది:8-08-2003 మరియు అనుబంధ రూల్సు జి.ఓ.ఎం.ఎస్.నెం.426 రెవిన్యూ(ఎండోమెంట్సు-1) డిపార్టుమెంటు తేది:9-11-2015** అనుసరించి మొదటి ప్రక్రియగా బహిరంగ వేలం నిర్వహించి, పాట పూర్తయిన పిదప సీల్డు టెండర్‌లను ఓపెన్ చేసి కోట్ చేసిన రేట్లు నమోదు పరచబడును. తదుపరి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా వచ్చిన బిడ్ రేట్లను తెరచి రికార్డు చేయబడును. తదుపరి ఈమూడు విధానాల ద్వారా వచ్చిన బిడ్‌లలో హెచ్చు రేటును కోట్ చేసిన వారిని హెచ్చు టెండరు/పాట దారునిగా నిర్ణయించబడును. ఈ మూడు విధానాల టెండర్‌లలో పాల్గొనువారు EMD కట్టి ఇతర కండీషన్లలో కూడా అర్హత పొందియుండాలి. పై మూడు విధానాల వేలం పాటలలో హెచ్చు పాటదారుని రేటును E.O. or his authorized Officers సమ్మతించిన ఎడల సదరు పాటదారుని పాట పూర్తయిన నుంచి 72 గం.లలోగా EMD డిపాజిట్ కాక అతను పాడిన హెచ్చు పాట సొమ్మును డి.డి. ద్వారా దేవస్థానంనకు చెల్లించాలి. అట్లు చెల్లించని ఎడల సదరు టెండరర్ చెల్లించిన EMD సొమ్మును అపరాధ రుసుం క్రింద దేవస్థానం నిధులకు జమ చేయబడును. హెచ్చు టెండరు/ పాట దారుడు 72 గం.లలో లైసెన్సు సొమ్ము చెల్లించిన పిదప వారి పేరున కొబ్బరిచిప్పలను ప్రోగుచేసుకొను లైసెన్సు హక్కు మంజూరు కొరకు శ్రీయుత కమీషనరు, దేవాదాయ శాఖ వారికి నివేదిక పంపబడును.

10. మొదటి హెచ్చు పాటదారు/హెచ్చు టెండరుదారుడు పాట పూర్తయిన 72 గం.ల లోగా హెచ్చుపాట సొమ్ము మొత్తం చెల్లించని పక్షంలో, రెండవ హెచ్చు పాటదారు/హెచ్చు టెండరుదారుడుకు అవకాశం ఇవ్వబడును. వీరు తాము పాడిన పాట సొమ్మును కార్యనిర్వహణాధికారి వారి ఉత్తర్వులు అందిన 72 గం.లలోగా దేవస్థానంనకు చెల్లించవలెను. లేని పక్షంలో మొదటి హెచ్చుపాటదారు/ టెండరుదారు విఫలమైనందున వారి EMD దేవస్థానం పేరున జమ (confiscation) చేస్తున్నందున, రెండవ పాటదారు కూడా విఫలమైతే వారి EMDని కూడా పెనాల్టీ క్రింద దేవస్థానం నిధులకు జమ చేయబడును.

11. టెండరుదారుని ప్రథమ ధరావత్తు సొమ్ము లైసెన్సు కాలపరిమితి ముగిసిన తదుపరి చెల్లించబడును. ఇందుపై ఎటువంటి వడ్డీ చెల్లించబడదు. ఈ సొమ్మును లైసెన్సుదారుడు చెల్లించ వలసిన వాయిదాల సొమ్ముకు ముడిపెట్టరాదు.



Scanned with CamScanner

12. కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకొను హెచ్చు టెండరుదారుడు/హెచ్చు పాటదారుడు దేవస్థానము నిర్ణయించిన ప్రదేశములలో మాత్రమే వారి లైసెన్స్ హక్కును అనుమతించబడును. హెచ్చు పాటదారు/ హెచ్చు టెండరుదారుడు భక్తులు వదలి వెళ్ళిన కొబ్బరి చెక్కలు మాత్రమే తీసుకొన వలయును. కొబ్బరి చెక్కలు ఆలయ ప్రాంగణము నుండి రోజునకు రెండుసార్లు తీసుకొని వెళ్లి, ఆ ప్రాంతమును తన స్వంత సిబ్బందిచే శుభ్రపరచి ప్రాంగణమును పరిశుభ్రముగా వుంచవలెను. దేవస్థానము అవసరములను బట్టి కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకొను స్థలమును మార్పు చేయుటకు దేవస్థానము వారికి పూర్తి అధికారము కలదు. సదరు ప్రోగుచేసుకొనిన కొబ్బరి చెక్కలు ఏరోజుకారోజు తీసుకుని వెళ్ళవలెను.

13. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వముల వారు ఎప్పటికప్పుడు చేయు చట్టములకు మరియు గతములో చేసిన చట్టములకు లోబడి విధించు ఏసుంకములనైనను అనగా వస్తు సేవల పన్ను (GST) మరియు ఇతరపన్నులు హెచ్చు టెండరుదారుడు/పాటదారుడు భరించవలెను. దీనికి దేవస్థానమునకు ఎటువంటి సంబంధము లేదు.

14. హెచ్చు టెండరుదారుడు/పాటదారుడు నియమించుకొను సిబ్బంది హిందూ మతస్తులు మాత్రమే అయిఉండాలి. హిందూయేతరులను నియమించరాదు.

15. హెచ్చు టెండరుదారుడు/పాటదారుడు కొబ్బరిచెక్కలను ప్రోగు చేసుకొనుటకు నియమించుకొను తన స్వంత సిబ్బంది యొక్క పూర్తి వివరములు, చిరునామాలు ముందుగా కార్యనిర్వహణాధికారి వారికి తెలియ చేసి, వారి ఆమోదము పొంది, వారికి సరియగు గుర్తింపు తెలియచేయు కార్డులను ఫొటోతో సహా పొందవలయును. లేనియెడల అట్టి వ్యక్తులను దేవాలయ ప్రాంగణములోనికి అనుమతించ బడరు. పనిచేయు సిబ్బంది యావన్మంది భక్తులు పట్ల మర్యాద పూర్వకముగా వుండవలెను.

16. భక్తులు స్వయంగా కొబ్బరి చెక్కలు కొట్టుకొను నిర్ణయము. మరియు కొబ్బరి కాయలు కొట్టు సమయము నందు లైసెన్స్‌దారుడు కాని, అతని సిబ్బంది కాని, భక్తుల వద్ద ఎట్టి రుసుములు వసూలు చేయరాదు. భక్తులు వద్ద నుండి రుసుము వసూలు చేయుచున్నట్లుగా పలు ఫిర్యాదులు వచ్చిననూ, మరియు భక్తులతో గొడవలు పడిన సందర్భములో భక్తులు చేసిన ఫిర్యాదులపై హెచ్చు పాటదారునికి నోటీసులు జారీ చేసి వారి నుండి సరియైన సమాధానము రాని యెడల మరియు దేవస్థానము వారి పేరు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లిన యెడల జరిమానా విధించబడును. మరియు మీ యొక్క లైసెన్సు నిలుపుదల చేసి రద్దు పరచబడును. లైసెన్సు నిలుపుదల చేసి రద్దు చేసిన యెడల మీరు దేవస్థానమునకు చెల్లించిన సొమ్ము అంతయు దేవస్థానము నిధులకు అపరాధం క్రింద జమ చేయబడును. మరియు భక్తుల సౌకర్యార్థం మరలా లైసెన్సు హక్కు కొరకు ధర్మకర్తల మండలి వారి తీర్మానము ప్రకారం 3 ప్రక్రియల టెండరు నిర్వహించుటకు చర్యలు గైకొనబడును. అట్లు 3 ప్రక్రియల టెండరులో దేవస్థానమునకు గతములోని రేటు కంటే తక్కువ మొత్తము వచ్చి దేవస్థానమునకు నష్టం వచ్చిన యెడల ఆ నష్టమును కూడా రద్దు పరచిన హెచ్చు టెండరు/పాట దారుని వద్ద నుండి వసూలు చేయబడు నిర్ణయము.

17. కొబ్బరి చెక్కలను ప్రోగు చేసుకొనుటకు హెచ్చుపాటదారు/హెచ్చు టెండరుదారు నియమించు తన స్వంత సిబ్బంది కొబ్బరి కాయలు కొట్టుటకు అనుమతించబడరు. భక్తులు కొబ్బరికాయలు కొట్టిన పిదప వదిలి వెళ్ళిన కొబ్బరి చెక్కలను మాత్రమే ప్రోగు చేసుకొనుటకు అనుమతించ బడును.



Scanned with CamScanner

18. శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్, గొల్లపూడి, విజయవాడ వారు కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకొను లైసెన్స్ హక్కును ఆమోదించిన పిమ్మట సదరు విషయమును హెచ్చు టెండరు/పాట దారునికి తెలియచేసిన తదుపరి 15 రోజులలోగా దేవస్థానము వారు ఇచ్చు ముసాయిదా ప్రకారము రూ.100/-ల స్టాంపుపై అగ్రిమెంట్ వ్రాసి దేవస్థానమునకు అప్పగించ వలెను. సదరు అగ్రిమెంటును హెచ్చు పాటదారు తన సొంత ఖర్చులతో రిజిస్టరు చేయించి, దేవస్థానమునకు స్వాధీన పర్చవలెను.

19. హెచ్చుపాటదారు/హెచ్చు టెండరుదారు లైసెన్సును ఇతరులకు బదిలీ చేయుట కాని, ఇతరులతో కలిసి నిర్వహించుట కానీ చేయరాదు. అట్లు చేసిన యెడల లైసెన్స్ రద్దు చేసి సదరు లైసెన్స్‌దారుడు చెల్లించిన లైసెన్స్ సొమ్ము మరియు ప్రథమ ధరావత్తులను అపరాధం క్రింద దేవస్థానం నిధులకు జమ చేయబడును.

20. ఈ బహిరంగ వేలము పాటలో దేవస్థానం సిబ్బంది కానీ, వారి ప్రథమ రక్త బంధువులు కాని, ధర్మకర్తల మండలి సభ్యులు కాని పాల్గొనుటకు అనర్హులు. అర్హత లేనివారిని తిరస్కరించుటకు వారిని పాటలో పాల్గొనకుండా నిలుపుదల చేయుటకు కార్యనిర్వహణాధికారి వారికి సంపూర్ణ అధికారము కలదు. ప్రథమ ధరావత్తు చెల్లించిన వారు మాత్రమే పాటలో పాల్గొనవలెను. వేలం పాటలో అనవసర గొడవలు, వాగ్వాదాలు, దౌర్జన్యాలు చేయుట చేసిన ఎడల అట్టి వారి EMD లు దేవస్థానం పరం చేసి క్రిమినల్ కేసులు పెట్టబడును.

21. లైసెన్సు కాలములో ప్రకృతి వైపరీత్యములు అనగా అతి వృష్టి, అనావృష్టి వలన కలుగు మానవాతీత కష్ట, నష్టములు మరియు సమ్మెలు, బంద్‌లు వంటి తదితర కారణముల వలన మరియు ఫ్లై ఓవరు నిర్మాణం వలన ఘాట్‌రోడ్డు మూసి వేసిన యెడల భక్తుల రాకపోకలకు అంతరాయము ఏర్పడిన యెడల దేవస్థానము వారికి ఎటువంటి సంబంధము లేదు. హెచ్చు టెండరుదారుడు బాధ్యత వహించి, పాట మొత్తము సొమ్మును చెల్లించవలయును. ఎటువంటి రాయితీలు లీజు పొడిగింపులు ఇవ్వబడవు.

22. 2020-2021 సం.ము నందు వచ్చు దసరా ఉత్సవములు మరియు భవానీ మండల దీక్షలు-విరమణలు సందర్భముగా కొబ్బరి కాయలు కొట్టు ప్రదేశములను కొండ క్రిందకు రెవిన్యూ/పోలీసు వారి సూచనలు ప్రకారం మార్పుదల చేయుటకు దేవస్థానము వారికి పూర్తి అధికారము గలదు.

23. కాంట్రాక్టరు నియమించుకొన్న తన స్వంత సిబ్బంది యొక్క వ్యక్తిగత ఆరోగ్యం, జీతభత్యము మరియు ఇతర విషయములు అన్నియు కాంట్రాక్టరే చూసుకొనవలెను. దేవస్థానము వారికి ఎటువంటి సంబంధము లేదు. బహిరంగ వేలము/సీల్డు టెండరు మరియు ఇ.ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియల అనంతరం శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్, గొల్లపూడి, విజయవాడ వారికి నివేదిక పంపించబడును. హెచ్చుపాటను/హెచ్చు టెండరును ఆమోదించుట లేక తిరస్కరించుట యందు శ్రీయుత కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిదే తుది నిర్ణయము. శ్రీయుత కమీషనర్ వారు హెచ్చుపాటను తిరస్కరించిన యెడల తిరిగి పై మూడు ప్రక్రియలు నిర్వహించబడును. అప్పటి వరకు హెచ్చు పాటదారు తాత్కాలిక లైసెన్సుదారుగా కొనసాగిన కాలమునకు దేవస్థానమునకు చెల్లించిన పాట మొత్తములో దామాషా ప్రకారం లెక్కించి, ఆ సొమ్ము మినహాయించగా మిగిలిన సొమ్ము తిరిగి చెల్లించబడును. దీనికి ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు.

Scanned with CamScanner

24. బహిరంగ వేలము పాట ఒకసారి ప్రారంభించిన పిమ్మట తదుపరి వచ్చిన వారి ప్రథమ ధరావత్తులు స్వీకరించబడవు. వారికి వేలం పాటలో పాల్గొనుటకు అవకాశం వుండదు.

25. హెచ్చు పాటదారుగా నిలచిన టెండరర్ హెచ్చు పాట సొమ్మును 72 గం.లలోగా చెల్లించిన తర్వాత వారి 2 passport size photos - residence certificate ను 15 రోజులలోగా సమర్పించాలి.

26. అన్నదాన విభాగమునకు ప్రతీరోజు 150 కొబ్బరి చెక్కలు, ప్రతీ శుక్ర మరియు ఆదివారము 200 కొబ్బరి చెక్కలు ఉచితంగా ఇవ్వవలెను.

27. బహిరంగ వేలము/సీల్డు టెండరు/ఇ.ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియలు నిర్వహించు సమయమున దేవస్థానం వారు నిర్ణయించిన షరతులను సవరించుటకు లేదా మినహాయించుటకు గాని మరియు నూతన షరతులు విధించు అధికారము కార్యనిర్వహణాధికారి వారికి కలదు.

28. సదరు 3 ప్రక్రియల యందు దేవస్థానములో ఎటువంటి సివిల్, క్రిమినల్, కోర్టు వివాదములు ఉన్నవారు ఈ వేలం పాటలో పాల్గొనుటకు అనర్హులు.

29. ప్రథమ ధరావత్తు లైసెన్సు కాలపరిమితి పూర్తి అయిన తరువాత లైసెన్సుదారుడు లైసెన్సు షరతులు ఉల్లంఘించినట్లు ఎట్టి ఆరోపణలు నిరూపితాలు లేని పక్షములో ప్రథమ ధరావత్తును తిరిగి ఇవ్వబడును. ప్రథమ ధరావత్తు పై ఎట్టి వడ్డీ ఇవ్వబడదు.

30. ఈ టెండర్ నందు పాల్గొనుటకు ఇన్‌సాల్వెంట్‌గా కోర్టు వారిచే ప్రకటించిన వారు, హిందూ మతస్థులు కానివారు, ఈ దేవస్థానం వారు గాని శ్రీయుత కమీషనర్, దేవాదాయ శాఖ, అమరావతి, ఆంధ్రప్రదేశ్ వారు గాని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన వారు అనర్హులు.

31. బహిరంగ వేలము/సీల్డు టెండరు మరియు ఇ-టెండరు ప్రక్రియలను ఎటువంటి కారణము తెలుపకుండాయే వాయిదా వేయుటకు గాని హెచ్చుపాట/టెండరును తిరస్కరించుటకు గాని, లేదా పై మూడు ప్రక్రియలలో పాల్గొనిన వేరొకరిని ఎన్నుకొనుటకు కార్యనిర్వహణాధికారి వారికి పూర్తి అధికారము కలదు.పై షరతులకు అంగీకరించిన వారు మాత్రమే ఇ-టెండరు, సీల్డు టెండరు మరియు బహిరంగ వేలము పాటలో పాల్గొనుటకు అర్హులు.

32. లైసెన్స్ కాలపరిమితి తేది:31-3-2021న పూర్తి అయిన దరిమిలా లైసెన్సుదారు సదరు స్థలంను రాత్రి గం.10-00 ని.లు ఎట్టి నోటీసుతో నిమిత్తం లేకుండా ఖాళీ చేసి వెళ్లవలెను.

33. దేవస్థానం వారి ఈ షరతులలో ఏమైనా ఉల్లంఘన గుర్తించిన యెడల లైసెన్సు రద్దు పరచబడును.

34. హెచ్చు టెండరు/పాట దారునకు, దేవస్థానము వారికి అగ్రిమెంటులోని అంశములలో ఏదైనా వివాదము వచ్చిన యెడల సదరు అంశమును మరియు విచారణను శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్, గొల్లపూడి, విజయవాడ వారు నియమించిన Arbitrator కి నివేదించిన పిమ్మట తదుపరి Arbitrator ఇచ్చిన నివేదిక/అవార్డును ఇరు పార్టీలు అంగీకరించవలెను. సదరు అవార్డు అంతిమ తీర్పుగా పరిగణించబడును.

Scanned with CamScanner

35. సీల్డు టెండరు/ఇ.ప్రొక్యూర్‌మెంట్ల నందు పాల్గొన్న వారు కూడా వారు చెల్లించిన ప్రధమ ధరావత్తు సొమ్ము రూ.5,00,000/-లు డి.డి. నకలును చూపించి బహిరంగ వేలము పాటలో పాల్గొనవచ్చును.

పై షరతులకు అంగీకరించిన వారు మాత్రమే బహిరంగ వేలము/సీల్డు టెండరు/ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రక్రియ పాటలో పాల్గొనుటకు అర్హులు.

సం/-యం.వి.సురేష్ బాబు,

కార్యనిర్వహణాధికారి

//అనుమతిన//

P. [signature] 29/2/2020

సహాయ కార్యనిర్వహణాధికారి

[signature] 29/2/2020

దేవస్థానము వారి పై షరతులు 1 నుండి 35 వరకు అన్నియు మైకు ద్వారా చదివి వినిపించగా, విని మరియు మా అంతట మేము చదువుకొని + పూర్తి అంగీకారముతో సంతకం చేయుచున్నాను.

Scanned with CamScanner